


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

శుక్రవారం 30 మే 2025 పేజీలు 04


### నిర్మాణ పనులు త్వరితగతిన

## పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, 29మే,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో నిర్మిస్తున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం, అమృత్ 2.0 పథకాల ద్వారా ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు






చర్యలుతీసుకోవడంజరుగుతుందని, (మిగితా..2లో )

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రస్తుత అకాల వర్షాలు నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, గత వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ కవర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను జాప్యం చేయకూడదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తీసుకువచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, రెబ్బెన తహసిల్దార్ సూర్యప్రకాష్ రావు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

### విద్యార్థులలో గుణాత్మక మార్పులు

## తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులలో గుణాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్




వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ధర్మ సేవా సంస్థ వ్యవస్థాపకులు నిశాంత్ రెడ్డితో కలిసి అధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో ఆన్లైన్ ద్వారా యోగ, ధ్యానం తరగతుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. (మిగితా,2లో)

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు

## అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి ... జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,29మే,సూర్య మేజర్ న్యూస్**

జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణదినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమన్వయ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. వేడుకలకు ప్రజా ప్రతినిధులు,ప్రముఖులను ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేదికను పూల తో అలంకరించి, ప్రోటోకాల్ నిబంధనల మేరకు సీటింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థుల ద్వారా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు,



దేశభక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంటులు, షామియానాలు, తాగునీరు, అల్పాహారం, పండ్ల సరఫరా నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. పరిసరాలలో శుభ్రత పాటించాలని, పోలీస్,అగ్నిమాపక శాఖల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యశాఖ అత్యవసర మందులతో సహా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం సహా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్



సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రత్న కళ్యాణి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లే-అవుట్లను నిబంధనలకు లోబడి అనుమతించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో భూముల లే-అవుట్ల కొరకు అందిన దరఖాస్తుల సంబంధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తు సంబంధిత భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం, వెంచర్ల ఏర్పాటులో భాగంగా లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నియమ, నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. లే-అవుట్ దరఖాస్తు సంబంధిత భూమి నిషేధిత జాబితా, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉన్నది.. లేనిది.. నిర్ధారించుకోవాలని, లే-అవుట్ సమీపంలో చెరువులు, వాగులు ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూములు రక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను చట్టం ప్రకారం చర్యలు తీసుకొని స్వాధీనపర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా 50 వేల రూపాయల నుండి 1 లక్ష రూపాయల వరకు గల యూనిట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేసి జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మంజూరు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాత వర్గాలు, ఇతర వెనుకబడిన తరగతుల వర్గాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో 24 వేల 705 మంది రైతుల ఖాతాలలో 262 కోట్ల రూపాయల జమ

## - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,29 మే,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 24 వేల 705 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 73 వేల 814 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 262 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 205 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 2 వేల 500 నుండి 5 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

## పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కి పునాది యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

### - కడెం కాంగ్రెస్ నాయకులు


**కడెం,మే 29,సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం లో 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తూ కడెం మండల కేంద్రంలో ఇందిరమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్ర పటాలకి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి బాధ్యతలు చేపట్టినప్పటినుండి విద్య రంగానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రజాపాలనలో భాగంగా విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ , ఎస్టీ, బీసీ మైనార్టీ , ఓసి పేద విద్యార్థులకి ఒకే దగ్గర విద్యను బోధించే విధంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పని తనానికి నిదర్శనం అని అన్నారు. పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కి పునాది ఈ పాఠశాల అవుతుంది అని అన్నారు . ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ కృషి ఫలితమే ఖానాపూర్ నియోజకవర్గనికి రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేయడం శుభసూచికమని ఈసందర్భంగా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ పి. భూషణం, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్,జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెంకల శ్రీనివాస్ యాదవ్ , నాయకులు యాదగిరి బబ్లు , జగన్ రెడ్డి ,కోల శ్రీనివాస్,సత్యం చారి, రహీమ్,తిరుపతి , రాజేశ్వర్,గోపాల్,బ్రహ్మచారి, లింబన్న భీమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ ఎస్సై గా బిట్ల పెర్సిస్

**ముధోల్, మే29.సూర్య మేజర్ న్యూస్**
ముధోల్ ఎస్ఐగా బిట్ల పెర్సిస్ గురువారం ఉధ్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సంజీవ్ నిర్మల్ టౌన్ పోలిస్ స్టేషన్ కు బదిలీ పై వేళ్ళారు. నిర్మల్ జిల్లా షీంటీ, భరోసా కేంద్ర ఎస్ఐగా పనిచేసిన బిట్ల పెర్సిస్ ముధోల్ కు బదిలీ పై వచ్చారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ తెలిపారు.




## కిశోర బాలికల సంక్షేమం కోసం ఇందిరమ్మ అమృతం పథకం- జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని కిశోర బాలికలలో రక్తహీనతను నివారించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా చర్యలు తీసుకుంటుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 973 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 14- 18 సంవత్సరాల వయసు గల 18 వేల 230 మంది కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా పోషకాహారం క్రింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారు చేసిన చిక్కీ లను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి రోజు ఒకటి చొప్పున నెల రోజులకు 30 చిక్కీ లను ఇస్తారని, ప్రతి 15 రోజులకు ఒకసారి 2 సార్లు వీటిని పంపిణీ చేస్తారని తెలిపారు. ఒక్కొక్క చిక్కీ లో సుమారు 600 క్యాలరీలు, 18- 20 గ్రాముల ప్రోటీన్లతో పాటు అవసరమైన సూక్ష్మ పోషకాలు ఉంటాయని, పోషకాహారం అందించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణ, స్వీయ భద్రతపై అవగాహనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## కాసిపేట గురుకులానికి

### ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కు పంపిణీ

**కాసిపేట, మే 29, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్ కుమార్ బుధవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కును, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కు 5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లో గల బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 239 సాంఘిక సంక్షేమ గురుకులాలలో వంద శాతం సాధించిన 14 గురుకులాల్లో కాసిపేట గురుకులం ఉండడం హర్షనీయమన్నారు. పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్ గా సిహెచ్ చైతన్య 549, అలాగే 500 పైగా మార్కులు 22 మంది విద్యార్థులు సాధించారన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం, కామన్ డైట్ మెనూ అమలు చేయడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండి చదువు పట్ల దృష్టి సారించడం జరుగుతుందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషిచేసిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో ఇంతకన్నా మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నూరు శాతం ఫలితాలను సాధించిన ప్రిన్సిపాల్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్, సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని, కాళేశ్వరం జోన్ -1అధికారిని అరుణ కుమారి ప్రత్యేకంగా అభినందించారు.



## నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**
ఈ క్రమంలో పట్టణంలో చేపట్టిన అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని ఆస్నాద్, గంగారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశిల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చుడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో గుణాత్మక మార్పులు తీసుకురావాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి..**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలలలోని విద్యార్థులకు ధర్మసేవ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆన్లైన్ యోగ, ధ్యానం తరగతులు నిర్వహించి విద్యార్థులలో గుణాత్మక, నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని తెలిపారు. గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం యోగా, సాయంత్రం ధ్యానం చేయించడం ద్వారా వారిలో మార్పు తీసుకువచ్చి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. యోగ, ధ్యానంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, విలువలు, సాంప్రదాయాలు, సమాజం పట్ల గౌరవభావం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో గల నైపుణ్యత ప్రతిభను గుర్తించాలని, దేశంలో ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ఆదర్శంగా నిలిచిన మహానుభావులు కథనాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, విద్యార్థులకు క్రీడలు, స్వీయ రక్షణ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలలో తంబాకు, గుట్కా, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించి వాటికి దూరంగా ఉండే విధంగా తెలంగాణ కళాకారులతో ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధర్మ సేవా సంస్థ విద్యార్థులకు ఉచితంగా ప్రతిరోజు ఆన్ లైన్ ద్వారా యోగ, ధ్యానం కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, ఇన్చార్జి జిల్లా విద్యాధికారి ఉదయ్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ధర్మ సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ

**కాసిపేట, మే 29, సూర్య మేజర్ న్యూస్**
జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం రేషన్ కోటను ఒకే సారీ జూన్ 30 వ తారీఖు వరకు రేషన్ కార్డు దారులకు పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు మండల తహసిల్దార్ భోజన్న సూచించారు. గురువారం మండల రేషన్ డీలర్లతో తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, వారికి పలు సూచనలు చేశారు. మూడు నెలలకు సంబంధించిన ముందస్తు కోట రేషన్ షాపులకు చేరిన విషయం లబ్ధిదారులకు చాటింపు ద్వారా తెలపాలని, రేషన్ పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మూడు నెలల కోట బియ్యం నిల్వకై అవసరమగు అదనపు గోడౌన్ ను ముందస్తుగా గుర్తించి తహసిల్దార్ నుండి తాత్కాలిక గోడౌన్ అనుమతి తీసుకోవాలని, రేషన్ షాపు వద్ద పూర్వపు నిల్వల సమాచారం తహసిల్దార్ కార్యాలయంలో వెంటనే రిపోర్టు చేయవలెను అని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వజ్రపాల్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు వంగల కొండయ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## ఉద్యోగులు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

**- ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి.**

**బెల్లంపల్లి, మే 29, సూర్యా మేజర్ న్యూస్:**

సింగరేణి బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు ఈ వార్షిక సంవత్సరంలో సమిష్టిగా పని చేసి ఉత్పత్తి లక్ష్యాలను అదిగమించాలని ఏరియా జనరల్




మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం ఖైరిగుర ఉపరితల గని వద్ద నూతన షావేల్ ను ఆయన ప్రారంభించారు. ఇటీవలే పుల్వామా దాడికి ప్రతీకగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పేరును షావెల్ కు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాల పనితీరును అధికారులు ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సొంత వాహనాల మాదిరి సంస్థ యంత్రాలు, వాహనాలు చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ప్రాజెక్ట్ అధికారి ఎం నరేందర్, ఎస్ఓ టు జీఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాధం, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఎల్లప్పుడు తోడుగా ఉంటాం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**తిర్యాని 29 మే సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ నియోజవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఎల్లప్పుడూ ఉంటూ ప్రజాసేవ చేస్తుంటామని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అన్నారు. గురువారం రోజున తిర్యాని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమండ్ల జగదీష్ ఆధ్వర్యంలో మండలంలోని గుండాలకు చెందిన కవితకు 15, 000 రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, మరియు మండల కేంద్రానికి చెందిన అమీర్ శెట్టి ఉమాకు 21,000 సుంగపూర్ గ్రామానికి చెందిన గడ్డి లింగన్న కు 13500 విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఏఅవసరం వచ్చిన తాము వారి వెన్నంటే ఉంటామని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రజలు అందరు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రాజయ్య, గాయంగి మల్లేష్, ఆకుల సత్తయ్య, అట్టెం సుమన్, బొమ్మ గోని విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.నకిలీ

## విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు

**కాసిపేట, మే 29, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి కల్పన తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా డీలర్స్ నీ ఎరువులను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మాలని, విత్తనాలు, ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని, విత్తనాలు ఎరువులను ఏంఆర్పి ధరకే అమ్మాలని, రైతులకు అన్ని వివరాలతో రషీదు ఇవ్వాలని, నిబంధనలు పాటించనట్లయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని డీలర్స్ నీ హెచ్చరించారు. అలాగే నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మినట్లయితే వారి పై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్, డీలర్స్ పాల్గొన్నారు.

## నస్పూర్ తాసిల్దారుగా సంతోష్ కుమార్

**నస్పూర్, మే 29, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సి సెక్షన్ లో సూపర్వైజర్ గా పని చేస్తున్న సంతోష్ కుమార్ బదిలీపై గురువారం నస్పూర్ తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపినారు. ఇంతకుముందున్న తాసిల్దార్ పి శ్రీనివాస్ కలెక్టర్ కార్యాలయంలోని ఈ సెక్షన్ లో సూపర్వైజర్ గా బదిలీ పై వెళ్లారు.



### ఇందిరమ్మ ఇండ్ల పేరిట

# అక్రమ వసూళ్లు

**లక్షెట్టిపేట, మే29, సూర్య మేజర్ న్యూస్:**

లక్షెట్టిపేట పట్టణంతో పాటు 18 గ్రామాలలో చాలామంది లబ్ధిదారులు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ



పథకంకు దరఖాస్తు చేసుకున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు జిల్లా స్థాయిలో గెజిటెడ్ హెూదా అధికారులకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అప్ప జెప్పారు. కానీ లక్షెట్టిపేట పట్టణం తో పాటు, గ్రామాలలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వద్దకు ఎలాంటి హెూదా లేని వ్యక్తులు, నాయకుల ముసుగులో మీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని , మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినది అంటూ లబ్ధిదారులకు ఆశ చూపుతూ వారి వద్ద నుండి డబ్బులు సైతం వసూళ్లు చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది. కొందరు వ్యక్తులు పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతూ మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినది, ఇట్టి నిర్మాణానికి డబ్బులు రావాలంటే ఖర్చవుతుంది అంటూ, లేకపోతే మీకు మంజూరు అయినఇల్లురద్దవుతాదంటూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో మీకు ఇందిరమ్మ ఇల్లు మా ద్వారానే వస్తుంది, కావలసిన వారు మాకు మీ సమాచార దరఖాస్తు మాకే ఇవ్వాలని, ఇళ్ల మంజూరుకు డబ్బులు ఖర్చు అవుతాయి అంటూ లబ్దిదారులను అయోమయానికి గురి చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పట్టణంలో ఇళ్ల మంజూరు పేరిట 50వేలు, గ్రామాల్లో 30నుండి 50 వేలు లబ్దిదారుల నుండి కొందరి వ్యక్తులు వసూళ్లు చేపడుతున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి లక్షెట్టిపేట పట్టణంతో పాటు,గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై సంబంధిత మున్సిపల్, మండల అధికారులను వివరణ కోరగా.



### ఇందిరమ్మ ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించవద్దు

**- మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్**

ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారులు దళారులను ఆశ్రయించవద్దని, ఇతర వ్యక్తులు చెప్పే మాటలను నమ్మవద్దని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ గెజిటెడ్ హెూదా అధికారుల ద్వారా ప్రభుత్వం చేపడుతున్నదని, ప్రజలు వేరే వ్యక్తులను నమ్మవద్దని నేరుగా పట్టణంలో మున్సిపల్ కమిషనర్, గ్రామాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఇళ్ల కోసం ఆక్రమ వసూళ్లు చేపట్టినట్లు కానీ, లబ్ధిదారులను అయోమయంకు గురి చేస్తున్న వ్యక్తుల పైన గాని ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు.

### మోసపోయి.. గోస పడవద్దు. ప్రక్రియ ప్రారంభం కాలేదు

**- ఎంపిడిఓ సరోజ**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాలేదని, ప్రజలు ఇతర వ్యక్తులను నమ్మి మోసపోయి, గోస పడవద్దని మండల అభివృద్ధి అధికారి తెలిపారు. ఉన్నత అధికారుల నుండి ఇంకా లబ్దిదారుల వివరాలు మండలానికి రాలేవని, ఎవరైనా గ్రామాల్లో లబ్ధిదారుల లిస్టు వచ్చినదని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని నమ్మబలుకుతూ డబ్బులు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, ఎవరైనా అలా ప్రజలను తప్పుదోవ పట్టించి డబ్బులు వసూలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని తెలిపారు.

## ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**చింతలమానేపల్లి, మే 29, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తా వద్ద పంటలకు కనీస మద్దతు ధరలను పెంచిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. వడ్లకు మద్దతు ధర 2,320 ఉండగా ఈ ఖరీఫ్ సీజన్లో క్వింటాల్ కు 69 రూపాయలు పెంచడంతో 2389, అలాగే పత్తి క్వింటాల్ కు 589 పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పత్తి రేటు 8110 రూపాయలుగా పెరగనుంది. మొత్తం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న సందర్భంగా బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధరలను పెంచడం ఒక బీజేపీ పార్టీకే సాధ్యమని నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రావి శ్రీనివాస్ పై పోలీస్ స్టేషన్లో బిజెపి నాయకుల ఫిర్యాదు

**చింతలమానేపల్లి, మే 29, సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ దురుసుగా మాట్లాడడమే కాకుండా నిన్ను చెప్పుతో కొడుతా, సన్యాషోడా, నా కార్యకర్తలే నిన్ను చెప్పు తో కొడుతారు అని మాట్లాడడం జరిగింది. బుధవారం బిజెపి నాయకులు పదవిలో ఉన్న ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు చేస్తూ దురుసుగా మాట్లాడిన రావి శ్రీనివాస్ పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక ఎమ్మెల్యేపై అనుషిత వాక్యాలు చేయడం సిగ్గు సిగ్గు ఇది ప్రజాస్వామ్య కాదా అని బిజెపి నాయకులు ప్రశ్నించారు. ఎల్ములే మల్లయ్య ఎక్స్ జెడ్పిటిసి, చౌదరి రంగన్న మండల బాజాప ప్రధాన కార్యదర్శి, నాయకులు పురుషోత్తం చారి, చౌదరి నవీన్, దందేర పోషన్న, కొంపరి బాలాజీ, చాపిలే సత్తయ్య, డోంగ్రే నానాజీ, రామగొని తిరుపతి గౌడ్, కిష్టయ్య, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అముఖ్యమంత్రి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ల చిత్రపటాలకు పాలాభిషేకం

**జన్నారం, మే 29, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవతో నియోజకవర్గానికి రెండు వందల కోట్లతో జంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం పట్ల గురువారం మండల కాంగ్రెస్ నాయకులు జన్నారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం రాజన్న, అజార్, మౌలానా, దుమ్మల రమేష్, షాకీర్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శికి నివాళులు

**కాసిపేట, మే 29, సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలం ఇంధన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి ఈ నెల 28 వ తేదీన గుండె పోటుతో మరణించడంతో గురువారం కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చంద్రమౌళి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సత్య నారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి షేఖ్ సఫ్దర్ అలీ, సీనియర్ సహాయకులు లక్ష్మినారాయణ, జూనియర్ సహాయకులు తిరుపతి, మండల పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్గానిక్ కూరగాయలతోనే ఆరోగ్యం చేకూరుతుంది

**భైంసా టౌన్,మే 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మధ్యాహ్న భోజనంలో భాగంగా కళాశాల ఆవరణలో తీగ



జాతి మొక్కలకు సంబంధించిన విత్తనాలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ ఆర్గానిక్ కూరగాయలను పండిస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అందించడం ద్వారా వారి ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు డా.ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## గడువు లోగా అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించండి - ప్రిన్సిపల్

**కాగ జ్నగర్, మే 29, సూర్య మేజర్ న్యూస్:**

డా బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కాగ జ్ నగర్ లో అడ్మిషన్ తీసుకున్న డిగ్రీ మొదటి సంవత్సరం సేమిస్టర్ -2, రెండవ సం: సెమీస్టర్ -4, మూడవ సం: సెమిస్టర్-6 విద్యార్థులకు వచ్చే నెల అనగా జూన్, జూలై మాసాలలో జరగబోయే సెమిస్టర్ -2, సెమిస్టర్-4, సెమిస్టర్-6 పరీక్షల కోసం ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష రుసుము ను ఈ నెల అనగా 5-మే-25 నుండి 31-మే-25 వరకు ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చుని, రూపాయలు.500/- అపరాధ రుసుము తో 5-జూన్-25 వరకు చెల్లించవచ్చుని, ట్యూషన్ ఫీజు చెల్లించిన విధ్యార్థులు మాత్రమే పరీక్ష రుసుము చెల్లించడానికి అర్హత కలిగి ఉంటారని, మరియు సైన్స్ విధ్యార్థులు అదనంగా ప్రాక్టికల్ ఫీజు చెల్లించాలని, ఈ మేరకు యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీ చేసింది అని కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి, కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలియచేసారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్లు 9494314314,9160144943, 9866398678 లను సంప్రదించాలని సూచించారు.

## బ్యాంకు రుణాలపై రైతులకు అవగాహన

**సోన్, మే 29 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్



ఆధ్వర్యంలో బ్యాంకు రుణాల పై, రైతు నేస్తం గురించి గ్రామస్తులకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎంహెచ్ ప్రాసెసింగ్ ఆఫీసర్ గీత మాట్లాడుతూ రైతులు రైతు నేస్తం కొరకు దరఖాస్తు చేసుకోవాలని, రైతు నేస్తం ద్వారా రెండెకరాలు, అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు 15 లక్షల వరకు రుణం పొందవచ్చుని, అట్టి రుణాన్ని 6నెలల వాయిదాపద్ధతిన 13కిస్తులు కట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుండి హౌసింగ్ లోన్, మార్ట్ గేజ్ లోన్, ఎద్యుకేషన్ లోన్, బిజినెస్ లోన్, వ్యవసాయ రుణాలు పొందవచ్చుని, కావలసిన రైతులు మరిన్ని వివరాల కొరకు టిజిబి బ్రాంచ్ మేనేజర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ బ్రాంచ్ మేనేజర్ పుష్పలత, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### యంపిఒ మహేందరెడ్డికి వినతి పత్రం

## ఇచ్చిన పంచాయతీ కార్యదర్శులు

**కౌటాల 29 మే సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు యంపిఒమహేందర్‌రెడ్డికి గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌటల మండల పంచాయతీ కార్యదర్శి లు అందరు గ్రామ పంచాయితీ లో గడిచిన 15 నేలల నుండి ఇప్పటి వరకు కేంద్రం, రాష్ట్ర



ప్రభుత్వము నిధులు రావడంలో జాప్యం వలన పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులతో గ్రామ పంచాయతీ కార్యకలపాలు కోనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు నిదులు రాకపోవటం వలన అర్థిక పరమైన పనులతో పంచాయితీ కార్యదర్శులకు అర్థిక పరిస్థితి భారంగా మరింది కనక రేపటి నుండి అర్థిక పరమైన పనులు చేయబోమని తెలియజేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అని అన్నారు, ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు ఉన్నారు

## రోస్టర్ ప్రకారమే పదోన్నతుల కల్పన - బెల్లంపల్లి ఏరియా జిఎం

**రెబ్బెన, మే29, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్సీరోస్టర్ రిజిస్టర్ వేరిఫికేసన్ కార్పోరేట్ కమిటీ సభ్యులు గురువారం బెల్లంపల్లి ఏరియా లో పర్యటించారు. జిఎం కార్యాలయానికి చేరుకున్న కమిటి సబ్యులకు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ



భాస్కర్‌రెడ్డి స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందించి మొక్కను బహూకరించారు. బెల్లంపల్లి ఏరియా సింగరేణిలో పని చేస్తున్న ఎస్సీ ఉద్యోగుల రోస్టర్ ను కార్పొరేట్ చీఫ్ లైసెన్ అధికారి దుర్గం రాంచందర్ (జిఎం మణుగూర్)తనిఖీ చేశారు. ఎస్సీ ఉద్యోగాల ఖాళీల భర్తీ, పదోన్నతు లకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బెల్లంపల్లి ఏరియా జి ఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.బెల్లంపల్లి ఏరియా అన్ని పదోన్నతులు రోస్టర్ ప్రకారమే జరగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాజమల్లు ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, కమిటి సబ్యులు ప్రెసిడెంట్ డా ఈ రాజేశ్వర్,వైస్ ప్రెసిడెంట్ ఎం వెంకటేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరి ఎ నాగేశ్వర్ రావు, జాయింట్ సెక్రెటరి తిరుపతి, ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు సీనియర్ పర్సనల్ అధికారులు శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్

**రెబ్బెన, మే29, సూర్య మేజర్ న్యూస్:**

ప్రస్తుత అకాల వర్షాలు నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి




సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, గత వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ కవర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను జాప్యం చేయకూడదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తీసుకువచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, రెబ్బెన తహసిల్దార్ సూర్యప్రకాష్ రావు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కూల్చి వేస్తున్న - మున్సిపల్ అధికారులు

**కాగజ్నగర్, మే 29, సూర్య మేజర్ న్యూస్:**



కాగజ్నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య గురువారం మాట్లాడుతూ కాగజ్నగర్ పట్టణ ప్రజలు ప్రస్తుతం వర్షాలు చాలా ఎక్కువగా కురుస్తున్న కారణంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది, కావున ఏవైనా ఇండ్లు శిథిలావస్థలో ఉన్నచో వాటిని ఖాళీ చేసి వేరే ఇండ్లలోకి వెళ్ళగలరనీ, మున్సిపల్ కార్యాలయం నందు సమాచారం ఇవ్వగలరనీ.



ఇందులో భాగంగా ఈరోజు గురువారం కాగజ్నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీ నందు కొన్ని శిఖలావస్థలో ఉన్న ఇండ్లను మున్సిపల్ కార్యాలయం నుండి తీసివేయడం జరిగినది. కావున ప్రజలు గమనించి సహకరించగలరని కమిషనర్ కోరడమైనది.

## ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి - ఏరియా జి ఎం

**రెబ్బెన, మే29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు ఈ వార్షిక సంవత్సరంలో సమిష్టిగా పని చేసి ఉత్పత్తి లక్ష్యాలను అదిగమించాలని ఏరియా జనరల్ మేనేజర్



ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం ఖైరిగుర ఉపరితల గని వద్ద నూతన షావేల్ ను ఆయన ప్రారంభించారు. ఇటీవలే పుల్వామా దాడికి ప్రతీకగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పేరును షావెల్ కు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యంత్రాల పనితీరును అధికారులు ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సొంత వాహనాల మాదిరి సంస్థ యంత్రాలు, వాహనాలు చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ప్రాజెక్ట్ అధికారి ఎం నరేందర్ ,ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాధం, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ అదర్శ పాఠశాలలలో పనులను పూర్తి చేయాలనీ ఏఓ కు వినతి

### - కె వి పి యస్ డి వై ఎఫ్ ఐ ప్రజాసంఘాలు

**కాగజ్నగర్ ,మే 29, సూర్య మేజర్ న్యూస్:**

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కు మన- ఊరు మనబడి పథకం కింద చేపట్టిన పనులు బిల్లులు రాక నిలిచిపోయాయని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్ అన్నారు. కొమురం భీమ్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద పనులు చేపట్టారు బిల్లులు రాక పనులు నిలిచిపోయాయి, మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలలో కార్యక్రమం చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతున్నాయి, ఇంకా పాఠశాల ప్రారంభానికి 15 రోజుల సమయం ఉంది ఈ ఏడాది ముందె వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాలలో వర్షపు నీరు కురిసే అవకాశం ఉంది మరియు కొన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఇప్పటికీ మూత్రశాలలు, వంట గదులు లేక ఇబ్బంది పడుతున్నారు, కొన్ని బడులలో త్రాగునీటి సమస్యలు, ఆట స్థలాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడతాఉన్నారు , ఏడాదికి ముందే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బడులలో వర్షపు నీరు కురిసే అవకాశం ఉంది కావున విద్యార్థుల ను దృష్టిలో పెట్టుకొని విద్యకు దూరము కాకుండా నాణ్యమైన విద్య మరియు నాణ్యమైన భోజన ము అందించగలరని ఆయా పాఠశాలలో పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి నూతన విద్య




సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో అందుబాటులో తీసుకురావాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని పాలనాధికారి ఏ.ఓ. కిరణ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు,ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్ట్ యూనియన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, మే 29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పార్టీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టు యూనియన్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ యువజన నాయకుడు సబ్బని అరుణ్, మద్దెల గోపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, బెల్లంపల్లి జర్నలిస్టులు బడుగు శ్రీనివాస్, అందుగుల రమేష్, వేముల వెంకటేష్, నామ్ రవీందర్, గరిగే వేణుగోపాల్, ఇందూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

